RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ బుధవారం 08.04.2026 సంపుటి:03 సంచిక:122 పేజీలు:08 వెల : 05
Karimnagar wednesday 08.04.2026 Volume :03 Issue : 122 Pages : 08 Cost : 05

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM



TELANGANA ANDHRAPRADESH
TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

రెండు తెలుగు రాష్ట్రాల్లో




అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

8074124190
9618616110

మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు



వాస్తవం

2025.11.17

# రేవంత్‌కు వేమూరి డప్పు

- జూబ్లీహిల్స్ గెలుపు క్రెడిట్ మొత్తం సీఎం ఖాతాలో
- బీఆర్ఎస్ ఓటమిలో చంద్రబాబు పాత్ర అంట
- సీఎం రేవంత్ సార్..రాధాకృష్ణ భజనతో భద్రం
- నిజాలు కప్పిపుచ్చుడు..ఆకాశానికెత్తుడే
- 365 రోజులు బాబు భజన..జగన్ ద్వేషం
- ఇదే వేమూరి వారి నిఖార్సయిన జర్నలిజం

## గెలుపు క్రెడిట్ నవీన్‌దే

Manasani Krishna Reddy

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని ఏప్రిల్ 07, (జనోదయ):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్‌లోని 54వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని 54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో నిర్వహించగా, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్యతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల వద్ద చెట్ల తొలగింపు



**జనోదయ, మంథని,, ఏప్రిల్ 07:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మంగళవారం అంగులూరు శివారులోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ముళ్ళ చెట్లను తొలగించారు.మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ముండ్ల చెట్లను చెత్తను బ్లేడు ట్రాక్టర్ తో తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పరిషయ్య గారు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### వరద ముప్పు నివారణకు శాశ్వత పరిష్కారం..

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్.

**జనోదయ, హన్మకొండ, ఏప్రిల్ 07:**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురం ఊర చెరువు గట్టు ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో తెగిపోవడంతో గోపాలపురం పరిధిలోని పలు కాలనీలు తీవ్ర ముంపుకు గురైన విషయం తెలిసిందే. చెరువు గట్టు తెగిపోవడంతో భారీగా వచ్చిన వరద నీరు కాలనీల్లోకి చేరి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో గోపాలపురం చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మించాలని నిర్ణయించగా, ఇందుకు సుమారు 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి మంగళవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి లతో కలిసి ఎమ్మెల్యే రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గోపాలపురం ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు మళ్లీ ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా శాశ్వత పరి



ష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్తులో వరద నీరు కాలనీల్లోకి చేరకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు.

**అల్లిపురం గ్రామములో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోనిఅల్లిపురం గ్రామ అభివృద్ధికి 48 లక్షల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, స్మశాన వాటిక మౌలిక సదుపాయాల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

**దళిత రత్న అవార్డు గ్రహీతను అభినందించిన ఎమ్మెల్యే..**

మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119 వ జయంతి ఉత్సవాలు సందర్భంగా దళిత సేవలో విశేష కృషి చేసినందుకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుళ్ల రవికి దళిత రత్న అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి.. ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టాలి.

### కలెక్టర్ స్నేహ శబరిష్.

**జనోదయ తొర్రూరు ఏప్రిల్ -07:**

భోజనం సిద్ధం చేసే సిబ్బంది ప్రభుత్వం కల్పించే పక్కా డైట్ మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని, నాణ్యమైన వేడివేడి ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ జిల్లాలోని తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల)ప్రీ మెట్రిక్ , పోస్ట్ మెట్రిక్ అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, హెల్త్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

పిల్లలకు వసతి గృహాలు, పాఠశాలలో భోజనం సిద్ధం చేసే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి అట్టి నివేదికలను సమర్పించాలని సంబంధిత వార్డెన్, ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి.. ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, పిల్లల హాజరు శాతం పూర్తిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన టెక్నాలజీ ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తరగతులను నిర్వహించి ఉత్తమ ఫలితాలను



సాధించుటకు కృషి చేయాలని తెలిపారు. పిల్లల మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత ఉండే విధంగా ప్రతి విభాగం టీచర్ ముందుకు సాగాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి.. అనంతరం అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ ను సందర్శించి ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు, మందుల స్టాక్ రిజిస్టర్, తదితర రికార్డులను తనిఖీ చేశారు, హాస్పిటల్ పరిధిలోని సబ్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా మెరుగైన వైద్యం ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు. వైద్యం కోసం వచ్చే వారికి సేవలు అందించడం కోసం డాక్టర్స్ నిత్యం అందుబాటులో ఉండాలని, వేసవి ప్రభావం నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టాలి..

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత, శిశు మరణాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది, పోలీస్ సంబంధిత విభాగాలు నిత్యం ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టాలని ఆదేశించారు. అక్రమ స్కానింగ్ లు, లింగ నిర్ధారణ పరీక్షలు నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి ధైర్యం భరోసా కల్పించాలని తమ పరిధిలో ఉన్నటువంటి సేవలను వేగంగా అందించాలని సూచించారు.ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ.. వార్డు, గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేయాలని, గర్భిణీ స్త్రీలను, చిన్న పిల్లలను ఇతర వ్యాధిగ్రస్తులను గమనిస్తూ ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, సాంఘిక సంక్షేమ శాఖ డిసిఓ జయశ్రీ, ప్రిన్సిపల్ రత్నమాల, హాస్పిటల్ డాక్టర్స్ సుగుణాకర్ రాజు, నందన దేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

### ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆదాయాన్ని పెంచాలి.యాక్సిడెంట్ లు తగ్గించడానికి ప్రజలకు అవగాహన కల్పించాలి.

### -మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్: ఏప్రిల్ 07 (జనోదయ):**

రవాణా శాఖలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎన్ఫోర్స్ మెంట్ బలోపేతం చేస్తూ ఆదాయాన్ని పెంచుకునేలా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో రవాణా శాఖ అధికారులతో రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

202425 లో రవాణా శాఖ 6910.90 కోట్లు ఆదాయం వసూలు కాగా 202526 లో 7097 .38 కోట్లు వసూలు చేయడం జరిగిందనీ, ఈవీ పాలసీ ద్వారా రవాణా శాఖ ఆదాయం కొంతమేర తగ్గినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పలువురు అధికారులు పనితీరు మెరుగు పరచుకోవాలని హెచ్చరించారు. గతంలో ఇచ్చిన టార్గెట్ రీచ్ అయి లైఫ్ టాక్స్ ,త్రైమాసిక టాక్స్ వసూలు లో మంచి పనితీరు కనబరచిన అధికారులను అభినందించారు.

**ఆర్టీవో కార్యాలయాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి..**

నిజామాబాద్ మహారాష్ట్ర , ఆదిలాబాద్ మహారాష్ట్ర, మెదక్ కర్ణాటక తదితర సరిహద్దు జిల్లాల రవాణా శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్టీవో కార్యాలయాల్లో పెండింగ్ లైసెన్స్ ఇతర పౌర సేవలకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాయి అని, రవాణా సేవలు పారదర్శకంగా సమర్థవంతంగా వాహనదారులకు అందేలా డీలర్ల వద్ద వాహనాల రిజిస్ట్రేషన్ జరుగుతుందనీ, రిజిస్ట్రేషన్ విషయంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రవాణా శాఖ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. రవాణా శాఖ గౌరవాన్ని పెంపొందించేలా అధికారులు పని చేయాలని సూచించారు. రవాణా శాఖ లో తమ పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలు పూర్తి చేసి ఇతర సమస్యలు కమిషనర్ లేదా తన దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచించారు.

**యాక్సిడెంట్ల పై ప్రజలకు అవగాహన కల్పించాలి..**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈనెల 13 నుండి నిర్వహించే అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పోలీస్ ,రవాణా శాఖ సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో అతి వేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఆటోల ఓవర్ లోడ్, సీటు బెల్టు పెట్టుకోకపోవడం , హెల్మెట్ లేకపోవడం లాంటి వల్ల మరణాలు సంభవిస్తున్నాయని, వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈనెల 1318 మధ్య అరైవ్ అలైవ్ కార్యక్రమంలో 15 నుండి 18 వ తేదీ మధ్యలో ఉమ్మడి జిల్లాల వారిగా రవాణా శాఖ మంత్రి గా తను,ఆర్టీసీ ఎండీ, డీజీపీ,రవాణా శాఖ కమిషనర్ సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ పనులలో వేగం పెంచాలి..**

రాష్ట్రంలో 37 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ మంజూరు అయ్యాయని జూన్ 1 న తొలి టెస్టింగ్ స్టేషన్ ప్రారంభించుకునేలా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం రోడ్డు భద్రతా మాసోత్సవాలు బాగా జరిగాయని కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించిందని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్ ల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి రేడియం రిఫ్లెక్టివ్ ను కచ్చితత్వం చేయాలన్నారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం దాదాపు ఈవీ పాలసీ తీసుకొచ్చిందని ఇప్పటి వరకు దాదాపు వెయ్యి కోట్లు టాక్స్ మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్క్రాపేజ్ పాలసీ తీసుకొచ్చిందని ఇప్పుడు రాష్ట్రంలో మూడు కేంద్రాలు ఉండగా జిల్లా కేంద్రానికి ఒక ఆర్వీఎస్ఎఫ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెహికిల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్ నిర్భయ ఫ్రేమ్ అందుబాటులోకి రానుందని తెలిపారు.

**ఈవి వాహనాల కొనుగోలులలో ప్రభుత్వ ఉద్యోగులను ప్రోత్సహించాలి..**

ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీ వాహనాల్లో ప్రోత్సాహకానికి ప్రభుత్వ విజ్ఞప్తి తో పలు కంపెనీలు ముందుకు వచ్చాయని, ప్రభుత్వ ఉద్యోగులు ఈవి వాహనాలకు బ్రాండ్ అంబాసిడర్ లుగా ఈవి వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు.



# అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై చేస్తున్న "యుద్ధాన్ని ఆపాలి "

## -ప్రపంచ శాంతిని కోరుదాం.. -వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

## -వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు మహా ర్యాలీ

**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 07 (జనోదయ):** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ.. ప్రపంచ శాంతిని కాపాడుకోవాలని వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి ఎంసిపిఐయు వరంగల్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ, జిల్లా కార్యదర్శి భాష్మియా సిపిఎం, జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్, సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరి ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి శ్రీనివాస్, విద్యార్థి, సంఘం నాయకులు వలివుల్లా ఖాద్రీ ముఖ్యంగా పాల్గొని మాట్లాడుతూ.. పశ్చిమాసియా దేశాలలో నెల రోజుల క్రితం ప్రారంభమైన యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదని అన్నారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న దాడులు రోజురోజుకీ తీవ్రతరం అవుతున్నాయని అన్నారు. పశ్చిమాసియా యుద్ధంలో అమాయక ప్రజలు చవిచూస్తున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు అని అన్నారు.




ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న దాడులు వాటికి ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై టెహ్రాన్ చేపట్టిన ప్రతిఘటన దాడులలో పాఠశాలలు ఆస్పత్రులు విమానాశ్రయాలు జనావాస ప్రాంతాలలో లక్ష్యంగా పెట్టుకొని యుద్ధం చేస్తుందని అన్నారు. దీనివలన వేలాది మంది ప్రజలు చనిపోవడం క్షతగాత్రులై జీవచ్ఛాలుగా మారడం జరుగుతుందని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ యుద్ధాన్ని ఆపాలని ప్రపంచశాంతిని కోరుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరడం లేదని పట్టీ పట్టనడగా వ్యవహరిస్తున్నాడని తద్వారా దేశంలో గ్యాస్ దొరకకపోవడం వల్ల చిన్నచిన్న హోటల్ లను మూసేసుకొని వారి జీవన ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానంటాయని ధరలు అదుపు చేయడంలో నరేంద్ర మోడీ పూర్తిగా విఫలమయ్యారని వామపక్ష పార్టీ నాయకులు దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రపంచ శాంతిని కోరుకునే విధంగా నరేంద్ర మోడీ యుద్ధాన్ని ఆపే విధంగా ప్రయత్నం కొనసాగించాలని డిమాండ్ చేశారు. యుద్ధం ఇలాగే కొనసాగితే భారతదేశంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని అన్నారు. కావున ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలని లేనిచో రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోలన ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నర్రా ప్రతాప్, సిపిఐ రాష్ట్ర నాయకులు మేకల రవి, సిపిఎం నాయకులు సింగారపు బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి బషీర్, దుర్గయ్య, విద్యార్థి సంఘం నాయకులు లాదర్ల శరత్, ఎంసిపిఐయు నాయకులు సుంచు జగదీశ్వర్, గణిపాక ఓదెల్, ల్యాదళ్ళ శివ, ఎగ్గని మల్లికార్జున్, గోవర్ధన్, రాజు, మాలి ప్రభాకర్, అప్పనపూరు నరసయ్య, జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



# 4వ వార్డు లైన్ గడ్డ లో ఉచిత వైద్య శిబిరం




**జనోదయ,మంథని, ఏప్రిల్ 07:** ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు మంగళవారం మంథని రేనే హాస్పిటల్ సహకారంతో మంథని మున్సిపల్ 4వ వార్డ్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ ఎరుకల స్రవంతిరమేష్ బాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం లైన్ గడ్డ లో నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో రెనె హాస్పిటల్ మేనేజర్ రాజా శ్రీను,ఇంచార్జి ఆర్ల శేఖర్, శ్యామ్, స్టాఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబాయ్ సార్,నజీర్,అస్మా తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్యుల కుమార్తెకు "మంగళసూత్రం మట్టెలు నగదు పంపిణీ"

-నగరంలోని నిరుపేద ఆర్య వైశ్యులు వారి కుమార్తెల వివాహాలకు
-మంగళ సూత్రములు, మట్టెలు, మరియు రూ.3016 లు నగదు సద్వినియోగ పరుచుకోవాలి
-పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాశ్ రావు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 (జనోదయ):** పట్టణ ఆర్యవైశ్య సంఘం సేవా దృక్పథంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "కళ్యాణమస్తు పథకం" ద్వారా వరంగల్ వైశ్య భవన్ కాంప్లెక్స్ లో వరంగల్ కాశీబుగ్గలో లో నివసిస్తున్న నిరుపేద ఆర్య వైశ్యులైన పద్మ శారద వెంకటేశ్వర్లు దంపతులైన వారి కుమార్తె పద్మ శృతి ఆమె వివాహ సందర్భమున మంగళ సూత్రములు, మట్టెలు, మరియు రూ.3016 లు నగదు పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాశ్ రావు అందచేసినారు. ఈ సందర్భముగా ప్రకాష్ రావు మాట్లాడుతూ.. "కళ్యాణమస్తు పథకం" ద్వారా నగరంలోని నిరుపేద ఆర్య వైశ్యులు వారి కుమార్తెల వివాహ సందర్భమున ఎంతమందికైన ఈ ప్రయోజనం అందచేస్తామని గుండా ప్రకాశ్ రావు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఈసీ మెంబెర్స్ పాలారపు కృష్ణమూర్తి, యిరుకుల్ల పాపారావు, మరియు వెనిశెట్టి సదాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘంలో నిర్వహించు ఇతర పలురకాల సంక్షేమ పథకాలను ఆర్య వైశ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు గుండా ప్రకాశ్ రావు కోరారు.

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## -సీపీ అంబర్ కిషోర్ ఝా..

### పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు

**జనోదయ,చెన్నూర్ ఆర్ సి , ఏప్రిల్ 07:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు, పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు.




ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు.దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు.రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక “అరైవ్అలైవ్” కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190




మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# వేయి స్తంభాల ఆలయాన్ని సందర్శించిన "వరంగల్ ఎంపీ"

-ఆలయాన్ని సందర్శించి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన.. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

-ఆలయంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు..

ఆలయానికి చేరుకున్న ఎంపీకి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు..

అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన.. ఎంపీ

-కేంద్ర మంత్రులు, పురావస్తు శాఖ అధికారుల సమన్వయంతో నిధులు తీసుకొచ్చాం..


-ఆలయ అభివృద్ధికి ఏమి చేయకుండానే ప్రతిపక్షాలు మేము తెచ్చామని చెప్పకోవడం సిగ్గుచేటు..

-ఆలయ పరిసరాల సుందరీకరణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం..

-వరంగల్ ఈస్ట్ పరిధిలోని 14 ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించాం..

-యునెస్కో గుర్తింపు లక్ష్యంగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా..







**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 07 (జనోదయ):**
చారిత్రక ప్రాధాన్యం గల వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.14.44 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ముందుగా స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

**అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ..**
ఆలయ అభివృద్ధికి కేంద్ర నిధులు సాధించడం ఆనందదాయకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పలుమార్లు కేంద్ర మంత్రులు, పురావస్తు శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ.. ప్రతిపాదనలు సమర్పించిన ఫలితంగానే ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ఇతర పార్టీలు కృషి చేయకుండా తామే చేశామంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వానికి గతంలో పంపిన ప్రతిపాదనల వివరాలను స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర మంత్రితో పాటు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు.
మొదట రూ.10 కోట్ల నిధులు కోరగా, ప్రభుత్వం చివరకు రూ.14 కోట్లకు పైగా మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నిధులను పూర్తిగా ఆలయాల అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియను త్వరలో ప్రారంభించి, వివిధ భాగాల అభివృద్ధికి తుది నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్ నెలల్లో కేంద్ర మంత్రులు, పురావస్తు విభాగం డైరెక్టర్ జనరల్‌కు లేఖలు రాస్తూ.. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరినట్లు వివరించారు. ఆలయ పరిసరాలను ల్యాండ్‌స్కేపింగ్ ద్వారా మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర వనరుల నుంచి తొలుత రూ.4 కోట్ల ప్రతిపాదన వచ్చినప్పటికీ, అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా నిధులు సాధించినట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరిన్ని నిధులను కూడా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి యునెస్కో గుర్తింపు సాధించాలంటే వారసత్వ సంపదను పరిరక్షిస్తూ అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు.
వరంగల్ ఈస్ట్ పరిధిలో ఉన్న సుమారు 14 ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. పార్కులు, ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా వరంగల్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ పనులు త్వరితగతిన పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తూ వరంగల్ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# పైడిపల్లి, ఆరెపల్లె గ్రామాల్లో "పలు అభివృద్ధి పనులకు శ్రీకారం "

## -రూ.2.52 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 07 (జనోదయ):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి, ఆరెపల్లె గ్రామాల్లో సుమారు రూ.2 కోట్ల 52 లక్షల నిధులతో చేపట్టనున్న రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ మరియు పలువురు పలు సమస్యలు మీద వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నగర పరిధిలోని గ్రామాలు, కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు సమగ్రంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందన్నారు. పైడిపల్లి, ఆరెపల్లె గ్రామాల్లో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలు మరియు వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వ సమస్యలను పరిష్కరించేందుకు ఈ అభివృద్ధి పనులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అవడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు మరియు కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే నాగరాజు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహించాలని, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సమస్యలను తెలుసుకుని దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





# ఈ నెల 14న అంబేద్కర్ జయంతికి పూర్తి ఏర్పాట్లు చేయాలి


## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జనోదయ,చెన్నూర్ ఆర్ సి , ఏప్రిల్ 07:**
భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల దృష్ట్యా ఈ నెల 14వ తేదీన పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, 9.30 గంటలకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరుగుతుందని, 10 గంటలకు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, అలంకరణ, మరమ్మత్తుల నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు, అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల నిమిత్తం వైద్య శిబిరం నిర్వహణ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు అన్ని శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# మంచిర్యాల లో బీసీ డిమాండ్ల సాధనకై 24 గంటల నిరవధిక దీక్ష

**మంచిర్యాల : ఏప్రిల్ 07 (జనోదయ):**
మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ డిమాండ్లు పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 24 గంటల నిరావధిక దీక్ష కార్యక్రమాన్ని డాక్టర్ జెవి రాజు న్యూ ఇండియా పార్టీ, బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దంపేట శంకర్, తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నిన్నెలా నరసయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంఠేశ్వర్ గౌడ్ గార్లు దీక్షలో పాల్గొన్న వారికి పూలమాల ధరింపజేసి దీక్ష ప్రారంభించినరు నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి అలాగే రాష్ట్రంలో అధికారంలో గతంలో ఉన్న టిఆర్ఎస్ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏ ఒక్క బీసీ డిమాండ్లను పరిష్కరించిన పాపాన పోలేదు . మా న్యాయమైన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో రాబోయే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, సీనియర్ నాయకులు న్యాయవాది కర్రె లచ్చన్న,గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్,గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నెల నరసయ్య,బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షులు పెద్దంపేట శంకర్,న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు డాక్టర్ జెవి రాజు గారు, రామగిరి రాజన్న చారి, కొత్తకొండ రమేష్, మంచెర్ల సదానందం ,చంద్రగిరి చంద్రమౌళి,కీర్తి బిక్షపతి, డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్,ఎర్రోళ్లరాజు, సురేంద్ర చారి, శెట్టిపల్లి ఘట్టయ్య గడ్డం సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



### కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన డిమాండ్స్

పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీ లకు 50% రిజర్వేషన్లు కల్పించాలి
ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీ సామాజిక రక్షణ భద్రతకై బీసీ యక్ట్ ఏర్పాటు చేయాలి
కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి
50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలి బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

### -రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్స్

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి
ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలను అమలు చేయాలి
రాష్ట్రంలో ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి
బీసీ యక్ట్ ఏర్పాటు చేయాలి
ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తాం అన్న హామీని అమలు చేయాలి
ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

# కొత్త కుండ నీరు దాహార్తి తీరు - పేదోడి ఫ్రిడ్జ్ గా పేరుగాంచిన రంజన్ కొత్త కుండలు

**మంథని ఏప్రిల్ 04 (జనోదయ) :** వేసవిలో ఎండలు పెరుగుతున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతం నిప్పుల కొలిమిలా మారింది. పెద్దపెల్లి జిల్లాలో పగటి ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటింది. భవన నిర్మాణ కార్మికులు ఇతర పనులు చేసే కూలీలు ఉదయం ఆరు గంటలకే పనుల్లోకి వెళ్లి ఒంటి గంటకల్లా పనులు ముగించుకుని ఇల్లకు చేరుతున్నారు. పెద్దపల్లి, గోదావరిఖని, మంథని, 8వ కాలనీ, సెంటినరీ కాలనీ లలో రంజన్, కొత్త కుండల విక్రయ కేంద్రాలు వెలిశాయి. ఒక్క రంజన్ ధర రూ. 150 నుండి రూ. 300 వరకు సైజును బట్టి విక్రయిస్తున్నారు.

## వేసవిలో శరీరానికి నీటి అవసరం ఎక్కువ

వేసవిలో శరీరానికి నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. శరీరం ఎట్టి పరిస్థితుల్లోనూ డీహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. గతంలో మట్టి కుండలలో నీటిని నిల్వ చేసుకునేవారు.వేసవిలో వేడిని తగ్గించడానికి మట్టి కుండ నీరు ఎక్కువగా తాగేవారు. కానీ, ఇప్పుడు చల్ల దనం కోసం ఎక్కువ మంది ఫ్రిజ్ కు ప్రాధాన్యత ఇస్తారు. దీని వలన కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని చెబుతున్నారు. అయితే, మట్టి కుండలోని నీటిని వేసవిలో తీసుకోవటం ద్వారా ఎన్నో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

## పేదోడి ఫ్రిడ్జ్ మట్టి కుండ

మట్టి కుండలో నిల్వ ఉంచిన నీరు సహజమైన చల్లదనాన్ని, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనా లను అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, శరీర పి హెచ్ స్థాయిలను సమతుల్యం చేయడం, సహజంగా మలినాలను తొలగించడం ద్వారా మెటబాలిజంను పెంచుతుంది. మట్టి కుండలో నీటిని పోయడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడుతుంది. కుండకు ఉన్న పోరస్ స్వభావం నీటి నుండి మలినాలను ఫిల్టర్ చేసి, నీటిని శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా హానికరమైన బ్యాక్టీరియాను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చాలా మందికి బాగా చల్లటి పదార్థాలు తిన్నా, ఫ్రిజ్‌లో నిల్వ చేసిన నీళ్లు తాగినా జలుబు చేస్తుంది. అదే మట్టి కుండలో నిల్వ చేసిన నీటిని తాగితే వారికి జలుబు రాదు. మట్టి ఎన్నో ఖనిజ లవణాల మిశ్రమం. అందులో ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఎనర్జీ దాగుంటుంది. ఈ సద్గుణాలన్నీ ఆ నీటిలోకి చేరతాయి. ఆ నీటిని తాగడం వల్ల వేసవిలో మనం కోల్పోయిన శక్తిని తిరిగి పొందడంతో పాటు శరీరం డీహైడ్రేట్ కాకుండా జాగ్రత్తపడచ్చు. ఈ నీళ్లు శరీరంలోని గ్లూకోజ్ స్థాయుల్ని అదుపులో ఉంచి వడదెబ్బ నుంచి మనల్ని కాపాడతాయి.






## కుండ నీటితో వేసవిలో ఎన్నో ప్రయో-జనాలు

దీంతో పాటుగా జీర్ణ వ్యవస్థ బలంగా మారి, వేసవిలో తరచూ వచ్చే అనారోగ్య సమస్యలు రాకుండా శరీరాన్ని రక్షిస్తుంది. చల్లటి నీటి కోసం ఫ్రిజ్, వాటర్ ప్యూరిఫైర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల్లో నీటిని నిల్వ చేసుకుని తాగడం కంటే మట్టి కుండలో నీరు సహజంగా చల్లబడి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాగా.. ఫ్రిజ్ నీరు తాగడం సాధారణంగా సురక్షితమే అయినా, అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఇది జీర్ణక్రియను మందగించడం, గొంతు సమస్యలు, జలుబు, శరీర ఉష్ణోగ్రతలో అకస్మాత్తుగా మార్పులు తీసుకురావడం వంటి సమస్యలకు దారితీయవచ్చు. కాగా, బయట ఎండలో నుండి వచ్చిన వెంటనే ఫ్రిజ్ నీరు తాగకపోవడం మంచిదని నిపుణులు సూచన చేస్తున్నారు. చల్లటి నీటి కోసం ఫ్రిజ్, వాటర్ ప్యూరిఫైర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల్లో నీటిని నిల్వ చేసుకుని తాగడం కంటే మట్టి కుండలో నీరు సహజంగా చల్లబడి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకొని కేసు కట్టి సీజ్ చేసిన భీమారం ఎస్.ఐ ఎ. రాజేందర్..

జనోదయ,చెన్నూర్ ఆర్ సి , ఏప్రిల్ 07: ముందస్తు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా భీమారం గ్రామం లోని పెద్ద వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ని సుంకరి పల్లి వద్ద పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ జర్పాగా అట్టి ట్రాక్టర్ డ్రైవర్ పేరు సూరం సాగర్ r/o భీమారం మరియు అట్టి ట్రాక్టర్ ఓనర్ సూరం రాజం r/o భీమారం అని తెలిసినది. ఇద్దరి పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ని సీజ్ చేయనైనది.. ఈసందర్భంగా భీమారం S. I A.రాజేందర్ గారు మాట్లాడుతూ ఇసుక తరలింపు కి కావాల్సిన ముందస్తు తగిన అనుమతి పత్రాలు పొందాలి అని ఆ తర్వాతే రవాణా చెయ్యాలి అని లేని చో చట్ట పరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.



# రేవంత్, పొంగులేటి అడ్డాకూలీ-లుగా మారండి: బీఆర్ఎస్ నేత ఫైర్

సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి న్యాయబద్ధంగా డబ్బు సంపాదించాలని.. భూ కబ్జా చేయడం ద్వారా కాదని.. అవసరమైతే ఎల్‌బీ నగర్ చౌరస్తా, బోడుప్పల్ చౌరస్తా వద్ద అడ్డా కూలీలుగా పని చేసి, లేదంటే షాపింగ్ మాల్స్‌లో సేల్స్‌మె-న్‌గా పనిచేసి సంపాదించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కు-మార్ అన్నారు.



**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 04 (జనోదయ):** మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజల ఆస్తిని దోచుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర హైకోర్టు, భారత సుప్రీంకోర్టు, భూ సంస్కరణల చట్టాన్ని ఉల్లంఘిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నాదర్‌గుల్‌లో 374 ఎకరాలు ప్రభుత్వ భూమేనని హైకోర్టు చెప్పినప్పటికీ వినకుండా దౌర్జన్యంగా అధికారులను బెదిరించి భూ కబ్జా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్, ఆర్డీవో, ఆదిబట్ల ఇన్‌స్పెక్టర్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఫెన్సింగ్ వేసి కబ్జాకు పాల్పడుతుంటే, పోలీసులు ఎస్ఓపి సెక్షన్ 30 ప్రకారం సుమోటో కేసుగా నమోదు చేసి ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. పొంగులేటి కుమారుడు హర్షరెడ్డి డైరెక్టర్‌గా ఉన్న కంపెనీ భూ కబ్జాకు పాల్పడుతుంటే పోలీసులు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. నాదర్‌గుల్‌లో ప్రభుత్వం లాక్కోవాలని చూస్తున్న రూ.7 వేల కోట్లు ప్రజల కోసం ఉపయోగిస్తే ప్రజలకు 1,32,000 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించవచ్చని.. 9 లక్షల రైతులకు రుణమాఫీ చేయవచ్చని, నియోజకవర్గానికో ఏఐ సెంటర్ ఏర్పాటు చేయొచ్చని అన్నారు.

# కాల్పుల విరమణ ఒప్పందం.. భారీగా తగ్గిన చమురు ధరలు

## ఇరాన్ పై ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటించడంతో చమురు ధరలు అమాంతం పడిపోయాయి

జనోదయ,ఇంటర్నేషనల్ , ఏప్రిల్ 07: ఇరాన్‌పై దాడుల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం అంతర్జాతీయ చమురు మార్కెట్లో సంచలనం సృష్టించింది. బుధవారం ఉదయం ఆసియా ట్రేడింగ్‌లో అమెరికా ముడిచమురు ధరలు ఏకంగా 13 శాతం మేర పతనమయ్యాయి. బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్ కు 95.06 డాలర్లకు పడిపోయింది. దీంతో అమెరికా మార్కెకాల్పుల విరమణ ఒప్పందం.. భారీగా తగ్గిన చమురు ధరలుట్లు పుంజుకున్నాయి. డౌ ఫ్యూచర్స్ 900 పాయింట్లు ఎకబాకింది. అయితే.. చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, పరిస్థితులు వెంటనే చక్కబడతాయని తాము భావించడం లేదని వెస్ట్‌పాక్ బ్యాంకింగ్ కార్ప్ కమోడిటీ రీసెర్చ్ హెడ్ రాబర్ట్ రెన్నీ అభిప్రాయపడ్డారు. ట్రంప్ 'సీజ్‌ఫైర్' ప్రకటనతో ఊరట ఇరాన్‌లోని పౌర మౌలిక సదుపాయాల పై బాంబు దాడులు చేస్తామని ఇదివరకు హెచ్చరించిన ట్రంప్, తాజాగా ఆ నిర్ణయంపై రెండు వారాల పాటు విరామం ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 8 గంటలతో గడువు ముగియనున్న తరుణంలో ఈ ప్రకటన రావడం గమనార్హం. తన 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందించిన ట్రంప్.. ఇది 'డబుల్ సైడెడ్' సీజ్‌ఫైర్ అని పేర్కొన్నారు. అయితే.. దీనికి ప్రతిగా ఇరాన్ వెంటనే 'హోర్ముజ్ జలసంధి'ని సురక్షితంగా పునరుద్ధరించాలని ఆయన షరతు విధించగా.. అందుకు ఇరాన్ అంగీకరించింది.




జనోదయ
మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, నాయకులు, అభిమానుల పుట్టిన-
రోజు, వివాహం, శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు మొదలైన అన్ని
రకాల డిజిటల్ అడ్స్ కోసం సంప్రదించండి
మానసని కృష్ణారెడ్డి- 8074124190
విజయ్- 7288800624